ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-08-2025,శుక్రవారం

# కామారెడ్డిలో భారీవర్షాలు

## .ఎన్‌హెచ్ 44పై 20 కి.మీ ట్రాఫిక్ జామ్




కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది.

.గ్రామాలపై వరద ముప్పు

.గ్రామాలు పూర్తిగా వరద ముప్పులో చిక్కుకున్నాయి

.ప్రజలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

**కామారెడ్డి, ఆగస్టు29:**కామారెడ్డి జిల్లాలో భారీవర్షాలు కురవడంతో జాతీయ రహదారి44పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపువెళ్తున్న వాహనాలు గంటలతరబడి నెమ్మదిగాకదులుతున్నాయి. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి దెబ్బతింది. మరోచోట రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. గురువారం రాత్రి పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర స్వయంగా పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రభావంతో శుక్రవారం(ఈరోజు) తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీమ్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రెండు రోజుల పాటు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడుతాయని వెలడిచారు.



## ఉత్తరాఖండ్ భారీ వర్షాలు180 రహదారులు మూసివేత

**డెహ్రాడూన్, ఆగస్టు29:** ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్‌బరస్ట్ సంభవించి తీవ్ర నష్టం కలిగించింది. రుద్రప్రయాగ్, చమోలి జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తుండటంతో పలు గ్రామాలు వరదల కాటుకు గురయ్యాయి. ఈ విపత్తులో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేక ఇళ్లు కూలిపోయాయి. మోపాటా ప్రాంతంలో భారీవరదలో ఇద్దరుకొట్టుకుపోగా, పశువుల కొట్టం కూలడంతో దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. రుద్రప్రయాగ్‌లో అలకనంద, మందాకిని నదుల నీటి మట్టం పెరగడంతో హనుమాన్ ఆలయం వరద నీటిలో మునిగిపోయింది. కొండ చరియలు విరిగి పడటంతో 180కి పైగా రహదారులు మూసుకుపోయాయి. కేదార్‌నాథ్‌లో యలోవంతెన కొట్టుకుపోవడంతో లారాగ్రామం పూర్తిగా బయటి ప్రపంచంతో వేరైపోయింది. భారీ వర్షాల కారణంగా రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ జిల్లాల్లో పాఠశాలలు మూసివేశారు. >>2

# ఏ చిన్నసమస్య వచ్చినా తక్షణమే స్పందించాలి : సీఎం రేవంత్



**సంగారెడ్డి, ఆగస్టు29:**భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు వరదలపై సమీక్షించారు. ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని, అటువంటి విపత్తుల సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం ఆస్తినష్టం ప్రాణనష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్నీ చేస్తూ ఉన్నామని రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడుతుందని, నానో యూరియా పై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం ఫ్లడ్ ఎవర్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పౌరసరఫరాల మాత్యులు >>2



## నందమూరి హరికృష్ణ వర్ధంతి.నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, లోకేశ్

**హైదరాబాద్, ఆగస్టు29:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సినీ నటుడు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ-మా మధ్య బంధుత్వం మాత్రమే కాకుండా, అంతకంటే ఎక్కువ ఆత్మీయత, స్నేహబంధం ఉండేది. హరికృష్ణ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎప్పుడూ ఆప్యాయతను పంచిన గొప్ప మనిషి. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరదు"అని పేర్కొన్నారు. హరి మామయ్యను స్మరించిన నారా లోకేశ్ మంత్రి నారా లోకేశ్ కూడా తన మామయ్య హరికృష్ణ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ట్విట్టర్‌లో ఆయనపేర్కొంటూ -హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి గౌరవ పూర్వకంగా నివాళులు అర్పిస్తున్నాను. టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడిగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా ప్రజలకు విశేష సేవలందించారు. సినిమాల్లోనూ >>2

## సీఎం భద్రాద్రి పర్యటన మళ్లీ వాయిదా



**హైదరాబాద్, ఆగస్టు29:**బొండాలపాడు గ్రామసులు ముఖ్యమంత్రి పర్యటన కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే, సీఎంపర్యటన పదే పదే వాయిదా పడుతుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ నెల 21న ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కోసం ముఖ్యమంత్రి బెండాలపాడుకు రావాల్సి ఉంది, కానీ ఆ పర్యటన వాయిదాపడింది. ఈకార్యక్ర మంముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగితే తమసమస్యలు పరిష్కార మవుతాయని, గ్రామాభివృద్ధి వేగవంతమవుతుందనిగ్రామస్తులుభావిస్తున్నారు. వాయిదా పడిన తర్వాత ఈపర్యటన ఈనెల 30న ఉంటుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రకటించారు. దీంతో గ్రామఅధికారులు, ప్రజలుమళ్లీఏర్పాట్లు చేయడం మొదలుపెట్టారు. బహిరంగ సభకు, హెలిప్యాడ్‌కు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా సాగాయి. ముఖ్యమంత్రి రాకకోసం అంతా సిద్ధంగా ఉన్న తరుణంలో, అనుకోకుండా మరోసారి పర్యటన వాయిదా పడింది. సెప్టెంబర్30 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటం వల్ల సీఎంపర్యటన వాయిదా పడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రినియోజకవర్గంలో >>2


# ఈ రెండు జిల్లాలో నేడు అత్యంత భారీ వర్షాలు



**హైదరాబాద్, ఆగస్టు28:**తెలంగాణలో పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ వర్ష హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ రెడ్‌అలర్ట్ జారీచేసింది. ఈజిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వరదలు, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. భారీ వర్షాలకారణంగా ప్రయాణాల కూడాప్రభావంపడవచ్చు. అంతేకాకుండా, మెదక్, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కూడా భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయని, దీనికి ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు. ఈప్రాంతాల్లోని ప్రజలుకూడా అప్రమత్తంగా ఉండాలి. కొత్తగూడెం, హనుమకొండ, జనగాం, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, సంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఎల్లో అలర్ట్‌జారీ అయింది. ఈజిల్లాల ప్రజలు వర్షాల కారణంగా ఎదురయ్యే సమస్యలను నివారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతర జిల్లాల్లో మోస్తరు వర్షాలుకురిసే అవకాశముందని ఐఎండి తెలిపింది. మొత్తం మీద తెలంగాణలోని పలు ప్రాంతాలలో వర్షాలు తీవ్రంగా ఉంటాయని అంచనా వేసింది. ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ అధికారులు ఇచ్చే సూచనలను పాటించాలని వాతావరణశాఖ కోరింది. రైతులు కూడా తమపంటలపై వర్షాల ప్రభావం గురించి వేసుకుని తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.

# లాభాల్లో మొదలైన మార్కెట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు28:**వరుసగా రెండురోజులనష్టాల తర్వాత భారతస్టాక్ మార్కెట్లు శుక్రవారం (ఆగస్టు 29, 2025) లాభాలతో ప్రారంభమయ్యాయి. మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితికి కొంత విరామం లభించినట్లు కనిపిస్తోంది. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 130 పాయింట్లు లాభపడి 80,209 వద్ద, నిఫ్టీ 43 పాయింట్లు వృద్ధి చెంది 24,537 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ సానుకూల ధోరణి ఇన్వెస్టర్లకు కొంతఊరటనిచ్చింది. నేటి మార్కెట్లలో కొన్నిప్రముఖ కంపెనీల షేర్లు లాభాలను నమోదు చేశాయి. లాభాల్లో ఉన్న ప్రధాన షేర్లు ప్రస్తుతానికి లాభాల్లో ఉన్న షేర్లలో హిందుస్థాన్‌యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, మరియుకో టక్బ్యాంక్ఉన్నాయి. ఈ షేర్లు మార్కెట్ పుంజుకోవడానికి సహాయపడ్డాయి. అయినప్పటికీ, అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా, అమె



రికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారంలోకి వస్తే విధించే టారిఫ్స్ (పన్నులు)పై ఉన్న భయాలు ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేయవచ్చు. ఈభయాల నేపథ్యంలో, నేటి లాభాలు ఎంతకాలం కొనసాగుతాయో వేచిచూడాలి. భవిష్యత్తుపై అనిశ్చితి ప్రస్తుత లాభాలు మార్కెట్లలో తాత్కాలిక పునరుద్ధరణ కావచ్చు లేదా ఒక >>2

# శాసనసభాపక్ష సమావేశం - కూటమి ఐక్యత, అభివృద్ధిపై పవన్ కల్యాణ్ దృష్టి

**విజయవాడ, ఆగస్టు29:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ఐక్యత కీలకమని పేర్కొన్నారు. విశాఖ బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ సమావేశ మందిరంలో ఆగస్టు 28, 2025న జరిగిన జనసేన శాసనసభాపక్ష సమావేశంలో ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. మన ఐక్యతను మాటలకు పరిమితం చేయకుండా, పనుల ద్వారా ప్రజలకు చూపించాలి, అని స్పష్టం చేశారు. జనసేన మంత్రిత్వశాఖల ద్వారా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని, ఇతర శాఖలతో సమన్వయంతో ప్రాజెక్టులు తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు పాల్గొన్నారు. రైతులు, మహిళల సంక్షేమంపై దృష్టి రైతుల సంక్షేమం, మహిళల కోసం స్త్రీ శక్తి వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పవన్ సూచించారు. ప్రజల్లో మన పనులపై అవగాహన పెరగాలి," అని ఆయన ఉద్ఘాటించారు. వైసీపీ హయాంలో విశాఖలో తనను పోలీసులు అడ్డుకున్న ఘటనను గుర్తుచేస్తూ, మనబలం కార్యకర్తలే. వారిని విస్మరించకూడదు, అనికార్యకర్తల భావోద్వేగాలను గౌరవించాలనిపేర్కొన్నారు. అలాగే, సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని అరికట్టేందుకు అసెంబ్లీలో చర్చ అవసరమని, ప్రజలు నిజమైన సమాచారాన్ని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాసనసభాపక్ష సమావేశం కూటమి ఐక్యత, అభివృద్ధిపై పవన్ కల్యాణ్ దృష్టిశాసనసభాపక్ష సమావేశం-కూటమి ఐక్యత, అభివృద్ధిపై పవన్ కల్యాణ్ దృష్టిపార్టీ తీర్మానాలు, సోషల్ మీడియా



నియంత్రణ సమావేశం అనంతరం జరిగిన జనసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలుతీర్మానాలు ఆమోదించారు. పవన్‌కల్యాణ్ ఉపముఖ్య మంత్రిగాచేస్తున్న సేవలకు (గ్రామసభలు, పల్లె పండుగ, వరదవిరాళాలు)అభినందన తీర్మానాన్ని బొలిశెట్టి శ్రీనివాస్ ప్రవేశపెట్టగా, కొణతాల రామకృష్ణ బలపరిచారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చట్టం అవసరమని లోకం నాగమాధవి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఆరణిశ్రీనివాసులుబలపరిచారు. అలాగే, జనవాణి ద్వారా ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించాలని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బలపరిచారు.

# అప్పుల ఊబిలో సతమతమవుతున్న ట్రంప్ ప్రభుత్వం

ప్రస్తుతం అమెరికా ఆర్థిక వ్యవస్థ చరిత్రలో ఎప్పుడూ చూడని స్థాయిలో అప్పుల భారంతో కష్టాల్లో ఉంది. దేశ రుణం 3536 ట్రిలియన్ డాలర్ల దాకా పెరిగి, అమెరికా ఒక సంవత్సరం ఉత్పత్తి చేసే వస్తువులు, సేవల విలువను మించిపోయింది. ఈ పరిస్థితి అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. చైనా నిర్ణయం-ట్రెజరీ బాండ్ల విక్రయం ప్రసిద్ధ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్ విశ్లేషణ ప్రకారం, అమెరికా రుణ పరిస్థితి మరింత క్లిష్టమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా ట్రెజరీలలో మూడవ అతిపెద్ద పెట్టుబడిదారైన చైనా తన వద్ద ఉన్న బాండ్లను వేగంగా విక్రయిస్తోంది. ఇది రక్షణాత్మక చర్యగా భావించవచ్చు. అమెరికా అప్పులు చెల్లించలేని స్థితికి చేరుకుంటే మొదట నష్టపోయేది చైనానే అని అంచనా వేసి, ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ట్రెజరీ అంటే ఏమిటి? ట్రెజరీ అనేది అమెరికా ప్రభుత్వం జారీ చేసే రుణ పత్రం. ఒక పెట్టుబడిదారుడు లేదా దేశం దీన్ని కొనుగోలు చేస్తే, అమెరికా ప్రభుత్వానికి డబ్బు అప్పు ఇస్తున్నట్టే. ప్రతిగా ప్రభుత్వం వడ్డీతో పాటు ప్రధాన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తుంది. అప్పులు అధికమైతే, రుణదాతలు ప్రమాదం ఎక్కువగా ఉందని భావించి వెనుకడతారు. అమెరికా ఇప్పుడు అదే స్థితిలో ఉందని వోల్ఫ్ హెచ్చరించారు. క్రెడిట్ రేటింగ్ దిగజారిక అమెరికాకు చెందిన ప్రధాన క్రెడిట్ రేటింగ్ సంస్థలు స్టాండర్డ్ పూర్స్, మూడీస్, ఫిచ్ ఇప్పటికే దేశ



రేటింగ్‌ను స్థాయి నుంచి తగ్గించాయి. దీని అర్థం అమెరికా అప్పు తీర్చగల సామర్థ్యం బలహీనపడుతోందని. రాయిటర్స్ సమాచారం ప్రకారం, చైనా తన ట్రెజరీ హోల్డింగ్‌లను 756.3 బిలియన్ డాలర్ల వరకు తగ్గించింది. ఇది 2009 తర్వాత కనిష్ఠ స్థాయి. 2012-2016 మధ్య 1.3 ట్రిలియన్ డాలర్లను మించిపోయిన పెట్టుబడులు ఇప్పుడు గణనీయంగా తగ్గిపోయాయి. వరుసగా నాలుగు నెలలుగా చైనా బాండ్లను అమ్మేస్తూ వస్తోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఇతర దేశాలు కూడా చైనాను అనుసరిస్తే, అమెరికా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ తగులుతుంది. అప్పు తీసుకోవడం కష్టమవుతుంది. అప్పులు ఆకర్షించడానికి ప్రభుత్వం అధిక వడ్డీ ఇవ్వాల్సి వస్తుంది. దాని ప్రభావం నేరుగా అమెరికా ప్రజలపై పడుతుంది. >>2



# ప్రతిపక్ష నేతగా దూసుకెళుతున్న రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు29:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష శక్తులను ఏకతాటిపైకి తేవడానికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీనే సరైన నాయకుడని తాజా సర్వేలో తేలింది. ఇండియా టుడేసీఓటర్ నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్" సర్వేలో పాల్గొన్న వారిలో 28.2 మంది రాహుల్ గాంధీని ప్రతి పక్షానికి ఉత్తమనాయకుడిగా అభిప్రాయపడ్డారు. ఈ సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ 7.7ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్‌యాదవ్ (6.7), ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (6.4), కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ (4.4)తదుపరి స్థానాల్లో ఉన్నారు. ప్రతిపక్షనేతగా దూసు కెళుతున్న రాహుల్. రాహుల్ ఆదరణ పెరుగుదల గత సర్వేలతో పోల్చితే రాహుల్ గాంధీకి మద్దతు పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2024 ఫిబ్రవరిలో ఆయనకు 23.9మద్దతు లభించగా, 2025 ఆగస్టు సర్వేలో అది 28.2 కి చేరింది. అయితే 2023 ఆగస్టులో నమోదైన 32.3 తో పోలిస్తే కొంత తక్కువగానే ఉందని చెప్పవచ్చు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పనితీరుపై కూడా ప్రజల అభిప్రాయం మెరుగ్గా మారింది. ఆయన పనితీరు అద్భుతంగా ఉంది" అని చెప్పిన వారి శాతం 25 నుంచి 28 కి పెరిగింది. అదే సమయంలో, బాగాలేదు"అని చెప్పిన వారి శాతం 27నుంచి 15 కి తగ్గింది. ఈ సర్వేలో మరో 22 మంది ఆయన పనితీరు బాగుంది"అని, 16మంది సాధారణం"అని అభిప్రాయపడ్డారు. ఈ సర్వే 2025 జూలై 1 నుంచి ఆగస్టు 14 వరకు దేశవ్యాప్తంగా అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో జరిగింది. మొత్తం 2,06,826 మంది స్పందనల ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది. మోసంతో గెలవాలను కోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని హెచ్చరించారు. ఈ యాత్ర కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాదు. ప్రజల హక్కులను గుర్తుచేసే ఒక ప్రజాస్వామ్య శక్తి ప్రదర్శన. యువత, మహిళలు, పింఛన్ దారులు -ప్రతివర్గం నుంచి స్పందనరావడం, ఈ యాత్ర విజయవంతమవుతున్న సూచనగా చెప్పవచ్చు. బీహార్‌లో రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎలా మారతాయో చెప్పలేము. కానీ ఈ యాత్ర మాత్రం ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించే ప్రయత్నం.

## ఏ చిన్నసమస్య వచ్చినా తక్షణమే స్పందించాలి

>> ఉత్తంకుమార్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.అదనపు కలెక్టర్ నగేష్ వివిధ అధికారులు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 5.20 నిమిషాలకు మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో హెలికాప్టర్ ద్వారా చేరుకుని ంచిన అనంతరం అధికారులతో సమీక్షిప్లడ్ ఎఫెక్టెడ్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి 6.20కు తిరుగు ప్రయాణమయ్యారు. వర్షాలు వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డిజాస్టర్ మేనేజ్మెంట్ లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

## సీఎం భద్రాద్రి పర్యటన మళ్లీ వాయిదా

>> గడపవలసిన సమయం అసెంబ్లీ సమావేశాల వల్ల కుదరడం లేదు. అందుకే ఈ పర్యటనను వచ్చే నెల, అంటే సెప్టెంబర్‌లో తిరిగి షెడ్యూల్ చేయనున్నారు. గ్రామ ప్రజలు తమ నిరాశను పక్కన పెట్టి, ముఖ్యమంత్రి పర్యటన కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈసారి ఎటువంటి ఆటంకాలు లేకుండా పర్యటన విజయవంతంగా జరుగుతుందని ఆశిస్తున్నారు.

## నందమూరి హరికృష్ణ వర్ధంతి

>> తన ప్రత్యేక శైలితో తెలుగు ప్రజలను అలరించారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరదు.రాజకీయ,సినీ రంగంలో చేసిన సేవలను ఈ రోజు గుర్తు చేసుకోవాలి" అని రాశారు.ప్రజా సేవలో హరికృష్ణ పాత్రహరికృష్ణ సినీ నటుడిగానే కాకుండా, రాజకీయాల్లోనూ విశేష పాత్ర పోషించారు.టీడీపీ స్థాపన నుండి పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహించిన ఆయన, ఎన్నో పదవుల్లో ప్రజా సేవ చేశారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రజలు, అభిమానులు స్మరించుకుంటున్నారు.

## లాభాల్లో మొదలైన మార్కెట్లు

>> సానుకూల ధోరణికి సంకేతం కావచ్చు.అయితే,డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లకు సంబంధించిన ప్రకటనలు మార్కెట్లను మళ్లీ నష్టాల్లోకి నెట్టే అవకాశం ఉంది.ప్రపంచ వాణిజ్యంపై టారిఫ్‌లు తీవ్ర ప్రభావం చూపుతాయి కాబట్టి, ఇన్వెస్టర్లు భవిష్యత్తు పరిణామాలపై దృష్టి పెట్టి ఉన్నారు. నేటి లాభాలు కొనసాగుతాయా?లేదా మళ్లీ నష్టాల్లోకి జారుకుంటాయా?అనేది రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది.ఈ అనిశ్చిత పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

## అప్పుల ఊబిలో సతమతమవుతున్న ట్రంప్ ప్రభుత్వం

>> కార్ లోన్లు, హౌస్ లోన్లు, వినియోగదారుల అప్పులపై వడ్డీ రేట్లు పెరుగుతాయి.ఇది సాధారణ కుటుంబాలను ఆర్థికంగా కష్టాల్లోకి నెట్టేస్తుంది.సామాజిక భద్రతా పథకాలపై ప్రమాదం ప్రభుత్వానికి డబ్బు దొరకకపోతే, సోషియల్ సెక్యూరిటీ, పింఛన్, ఆరోగ్య భద్రత వంటి కీలక కార్యక్రమాల్లో కోతలు తప్పవు.వృద్ధులు, మధ్యతరగతి,సాధారణ అమెరికన్లు నష్టపోతారని వోల్ఫ్ హెచ్చరించారు.మీకు భద్రత ఉందని అనుకున్నారు,కానీ వాస్తవానికి లేదు"అనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన గమనించారు.క్లుప్తంగా రిచర్డ్ వోల్ఫ్ విశ్లేషణ రిచర్డ్ వోల్ఫ్ అభిప్రాయం ప్రకారం,అమెరికా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత లేని ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అప్పులు నిరంతరం పెరుగుతున్న కొద్దీ, ప్రపంచ దేశాలు అమెరికాకు అప్పు ఇవ్వడానికి వెనుకడతాయి. ఇది ఆర్థిక వ్యవస్థను కూలదోయే పరిస్థితికి దారి తీస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ఉత్తరాఖండ్ భారీ వర్షాలు

>> వరద ప్రవాహం ఉధృతంగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ విపత్తుపై తీవ్ర విచారం వ్యక్తం చేసి, తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వరదల ధాటికి గ్రామాల ప్రజలతో పాటు అడవి జంతువులు, పశువులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇటీవల రాంనగర్‌లో చిరుతపులి వరదలో కొట్టుకుపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం గమనార్హం.

## సుప్రీంకోర్టులో పరువు హత్యలపై పిటిషన్ వేసిన టీవీకే పార్టీ



**చెన్నై,ఆగస్టు29:**తమిళ సినీ స్టార్ హీరో విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తాజాగా ఓ కీలక సామాజిక అంశంపై సుప్రీంకోర్టు తలుపు తట్టింది.రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న పరువు హత్యలు సమాజానికి ముప్పు కలిగిస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం అవసరమని పేర్కొంటూ టీవీకే పిటిషన్ దాఖలు చేసింది.ఇటీవల తమిళనాడులో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్యకు గురైన నేపథ్యంలో టీవీకే ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.వివరాల్లోకి వెళితే, జులై 27న తిరునల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ పరువు హత్యకు గురయ్యారు. వేరొక సామాజిక వర్గానికి చెందిన యువతిని ప్రేమించడమే ఆయన హత్యకు దారితీసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, యువతి సోదరుడు సుర్జిత్, తండ్రి శరవణన్‌ను అరెస్టు చేశారు. ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది.తాము నేరుగా సుప్రీంకోర్టు తలుపు తట్టాల్సి వచ్చిందని ఈ నేపథ్యంలో బాధితుడికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.నిజానికి,పరువు హత్యలపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని తమిళనాడులోని పలు రాజకీయ పక్షాలు చాలాకాలంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.అయితే, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే తాము నేరుగా సుప్రీంకోర్టు తలుపు తట్టాల్సి వచ్చిందని టీవీకే వర్గాలు స్పష్టం చేశాయి. ఈ పిటిషన్ ద్వారా పరువు హత్యల బాధితులకు న్యాయం జరగడంతో పాటు,ఇలాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఒక పటిష్ఠమైన చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని పార్టీ కోరుతోంది.

## తగ్గిన విద్యుత్..

**హైదరాబాద్,ఆగస్టు29:** దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ డిమాండ్ భారీగా తగ్గిపోయింది. ప్రస్తుత 202526 సంవత్సరానికి అంచనా వేసిన డిమాండ్ కంటే తక్కువగా రికార్డు అయింది. ప్రస్తుత సీజనులో 277 గిగావాట్ల గరిష్ట స్థాయికి విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అయితే అడపాదడపా వర్షాలు కురుస్తుం డటంతో విద్యుత్ వినియోగంలో తగ్గుదల చోటు చేసుకుంది. వచ్చే నెల సెప్టెంబర్ నాటికి గరిష్టంగా 277 గిగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరుగుతుందని అంచనా వేసిన మంత్రిత్వ శాఖ అందుకు అనుగుణంగా స్వల్పకాలిక, దృక్పథ ప్రణాళికలను రూపొందించింది. అయితే ఈ అంచనా కంటే తక్కువగా 242 గిగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ రికార్డయింది. గత ఏడాది ఇదే కాలానికి 250 గిగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగి, అది ఆల్ టైమ్ హైగా కేంద్రం గుర్తించింది. ఈ లెక్కన ప్రస్తుత సంవత్సరం అంచనా వేసిన విద్యుత్ కాదుకదా, గత ఏడాది డిమాండ్ కంటే 8 గిగావాట్ల విద్యుత్ తక్కువగా నమోదు కావడం విశేషం. అంతకు ముందు ఏడాది 2023 సెప్టెంబర్ వరకూ 243.27 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్, జూలైతో పాటు, ఈ నెలలో ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.తగ్గిన విద్యుత్.. గరిష్ట అంచనా 277 గిగావాట్లు–తగ్గిన విద్యుత్.. గరిష్ట అంచనా 277 గిగావాట్లు కాగా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థం కలిగిన కేంద్రాలు ఉండగా,దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది.వీటితో పాటు,500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది.ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పతి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సిష్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్త నిబంధనలు అమల్లోకి తెస్తోంది. అలాగే విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

# రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్లు



**విజయవాడ,ఆగస్టు28:**రాష్ట్రంలో ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది.ఈ క్రమంలో 4,472 గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భారీ వ్యయంతో సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణాల కోసం రూ.1129 కోట్లు వ్యయం చేయనుంది.26 జిల్లాల్లో 10, 032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు వైద్య సేవల్ని అందిస్తున్నాయి.వీటిలో 1,086 విలేజ్ హెల్త్ క్లినిక్ లు( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు) ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నందున ప్రజ లకు వైద్య సేవలందించే క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1129 కోట్ల వ్యయంతో 4,472 గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం నిర్మాణ పనుల్ని చేపట్టి నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయిన 2,309 భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తారు. దీంతో పాటు మరో 2,163 నూతన భవన నిర్మాణ పనుల్ని పిఎంఅభిం(696 భవనాలు), 15వ ఆర్థిక సంఘం నిధులతో(1467 భవనాలు) చేపడతారు.ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణానికి కేంద్రం భారీ సాయం హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్మాణ పనుల్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని, ఈమేరకు నిర్మాణ పనుల్ని చేపట్ట నున్న పంచాయితీరాజ్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.మొత్తం 8,946 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం 3,105 భవనాల్ని మాత్రమే నిర్మించింది. ఎన్ఆర్ ఇజియస్,ఎన్ హెచ్ఎం నిధులతో మరో 2,309 భవన నిర్మాణ పనులు ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపివేసింది.ఇలా చేపట్టిన 5,414 భవన నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.8.75 లక్షలు చొప్పున కేంద్రమిచ్చే ఎన్ఆర్ ఇజియస్ నిధులను వాడారు.201920 నాటి రేట్ల ప్రకారం ఒక్కో భవనం నిర్మాణానికి రూ.20.80 లక్షలుగా అప్పట్లో నిర్ధారించారు.ఎన్ఆర్ ఇజియస్ నిధులకు అదనంగా ఒక్కో భవన నిర్మాణానికి ఎన్హెచ్ఎం పథకం కింద రూ.12.05 లక్షలను కేటాయించగా ఇందులో కేంద్రం 60 శాతం వాటాను అందించింది.అయినా నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి.గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా మున్నెన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్ల నిర్మాణం ప్రారంభం చేశారు.ఈ మేరకు రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సాయమందించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.హెల్త్ క్లినిక్ నిర్మాణాలకు కేంద్రం రూ.1,808 కోట్లు మంజూరు గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణ పనులకు, ఇప్పుడు చేపట్టనున్న నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80 శాతాన్ని కేంద్రమే అందిస్తోందని మంత్రి తెలిపారు. హెల్త్ క్లినిక్ నిర్మాణాల కోసం ఎన్హెచ్ఎం మరియు పిఎంఅభిమ్ పథకాల కింద కేంద్రం 60 శాతం ఖర్చును భరిస్తుందని, దీంతోపాటు 100 శాతం గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులతో కూడా హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులను చేపడుతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు, ఇప్పుడు ఆమోదించిన నిర్మాణ పనులకు మొత్తం రూ.2,254 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.1,808 కోట్లు కేంద్ర సాయమని మంత్రి తెలిపారు. దరిమిలా.రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు అయ్యే మొత్తం ఖర్చులో 80 శాతం కేంద్రమే అందిస్తోందని మంత్రి విశదీకరించారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉందని, వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పూర్తి గ్రాంటుగా లభించే ఈ నిధులతో కలిపి రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవనాలకు అయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం కేంద్రమే ఇచ్చినట్లవుతుందని మంత్రి వివరించారు.రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్లు మంత్రి సత్యకుమార్రూ.1,129 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్లు–మంత్రి సత్యకుమార్ ఈ భారీ సాయానికి ప్రధాన మంత్రి మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.రూ.1129 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284విలేజ్ హెల్త్‌క్లినిక్‌లకు సొంత భవనాలు ఏర్పడనున్నాయి. తరువాతి క్రమంలో నంద్యాలజిల్లాలో 272,ఏలూరు జిల్లాలో263,కోనసీమ జిల్లాలో242,కృష్ణాజిల్లాలో240,అల్లూరిసీతారామరాజుజిల్లాలో239,చిత్తూరు జిల్లాలో 229,బాపట్ల జిల్లాలో 211,పార్వతీపురం మన్యం జిల్లాలో 205, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో 203 చొప్పున,అనకాపల్లి జిల్లాలో 200 నూతనభవనాలు ఏర్పడతాయి.గుర్తించిన అవసరాల మేరకు రాయలసీమలోని తిరుపతి,కర్నూలు,అన్నమయ్య,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఒక్కోచోట 100కి పైగా నూతన భవనాల్ని నిర్మిస్తారు.

## త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ - మోదీ

**న్యూఢిల్లీ,ఆగస్టు29:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.జపాన్‌లో పర్యటిస్తున్న మోదీ,అక్కడ ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ.భారతదేశంలో రాజకీయ,ఆర్థిక స్థిరత్వం బలంగా ఉందని నొక్కి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారతదేశం 18 శాతం వాటా కలిగి ఉందని పేర్కొంటూ,దేశ ఆర్థిక పురోగతిపై ఆయన పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన ధీమాగా చెప్పారు.ప్రస్తుతం ప్రపంచదేశాలు ఆర్థిక అస్థిరతతో సతమతమవు తున్నప్పటికీ,భారతదేశం స్థిరమైన ఆర్థిక విధానాలతో ముందుకు వెళ్తుందని మోదీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా,జపాన్‌తో భారతదేశ సంబంధాలపై కూడా ఆయన మాట్లాడారు. జపాన్ భారతదేశానికి అత్యంత విశ్వసనీయ భాగస్వామి అని ప్రధాని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన వ్యూహాత్మక సంబంధాలు,ఆర్థిక సహకారం, సాంస్కృతిక అనుబంధాలను ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ సంబంధాలు భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మోదీ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా భారతదేశ ఆర్థిక శక్తిని,స్థిరత్వాన్ని చాటి చెప్పాయి.



డొనాల్డ్ ట్రంప్‌వంటి నాయకుల రక్షణవాదవిధానాలకు వ్యతిరేకంగా,భారతదేశంతన ఆర్థికప్రయాణాన్ని కొనసాగిస్తుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు అంతర్జాతీయంగా తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈసందేశం దోహదపడుతుంది.భారతదేశ ఆర్థిక వృద్ధిపై ప్రధాని మోదీ వ్యక్తం చేసిన విశ్వాసం,ప్రపంచంలో భారతదేశ పాత్ర మరింత పెరుగుతుందని సూచిస్తుంది.

## భారీ వర్షాలపై కేంద్రం ఆరా : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్,ఆగస్టు29:**కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో దిక్కూమొక్కూ లేని పరిస్థితి కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా కాలువలు పొంగిపోతున్నాయి, వాగులు నిండిపోతున్నాయి, చెరువులు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. మరొకవైపు అనేక నగరాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉండటం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పార్టీ రాష్ట్ర మంత్రులతో రాజ్నాథ్ సింగ్ చర్చలు ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కార్యకర్తలను,ప్రజా ప్రతి నిధులను అప్రమత్తం చేశారు.సహాయకచర్యల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.ఎప్పటకప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ రాష్ట్ర మంత్రులతో, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చలు జరిపారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగాన్ని కూడా అప్రమత్తం చేసి సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాద్ ఢిల్లీ మధ్య ముఖ్యమంత్రిని ఫుట్బాల్లా తిప్పుతుం దన్నారు. ఇది కొత్త విషయం కాదు.గతంలో ఆంధ్రప్రదేశ్, ఇప్పుడు తెలంగాణ రెండింటి లోనూ ముఖ్యమంత్రులను ఫుట్బాల్లా ఆడుకోవడం తరచుగా చూసిన సంగతే. ప్రస్తుతం ఈ ముఖ్యమంత్రి కూడా అదే పరిస్థితికిలోనై హైదరాబాద్ ఢిల్లీకి చక్కర్లు కొడుతూ, రాజకీ యంగా నలిగిపోతున్నారు. ఇది కాంగ్రెస్లోని అంతర్గత విభజనకు, రేవంత్ రెడ్డి పరిస్థితికి నిదర్శనం.కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని బీహార్ ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని, తెలంగాణ నుంచి బీహార్ ట్యాక్స్ వసూలు చేయాలని చూస్తుందన్నారు.ఆయనను ఒక పావు తిప్పుతూ వ్యవహరిస్తున్నారు. ఒకవైపున ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు ఎదురవుతున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఓటు చోరీ గురించి కొత్తగా మాట్లాడుతున్నారు.కానీ అసలు ఓటు చోరీ ఎవరు చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసు. కొత్తగా పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేని నాయకుడు. ఒకసారి కూడా ధైర్యంగా పోటీ చేయని ఆయనను కేవలం అధిష్టానం నిర్ణయంతో పదవిలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో బిగ్ రిలీఫ్

**విజయవాడ,ఆగస్టు29:**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై ఆమె చేసిన అపీల్‌ను సుప్రీంకోర్టు విచారించి, హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. అంతేకాకుండా, ఈ కేసులో సంబంధిత ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి పేరు ప్రస్తావనకు రావడం గతంలో పెద్ద సంచలనం సృష్టించింది. ఈ కేసు సీబీఐ దర్యాప్తులోకి వెళ్లిన తర్వాత అనేక రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఆ జాబితాలో శ్రీలక్ష్మి పేరును కూడా చేర్చారు. అయితే శ్రీలక్ష్మి తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, తాను ఏ అక్రమాల్లోనూ పాలుపంచుకోలేదని వాదించారు.శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని.ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది.తెలంగాణ హైకోర్టు తీర్పుపై శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇస్తూ ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను ఐఏఎస్ వై శ్రీలక్ష్మి ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించారు. 2022 అక్టోబరులో ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టేసింది. ఆమె వెంటనే ఈ తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు.రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అనుమతించిన తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిని ఓబుళాపురం కేసు నుంచి తప్పిస్తూ తీర్పు ఇచ్చింది. ఆ వెంటనే సీబీఐ తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు.సీబీఐ వాదనలు వినకుండా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఇరుపక్షాల వాదనల్ని సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకుని.. ఈ పిటిషన్‌పై వాదనలు వినాలని హైకోర్టుకు తెలిపింది. మూడు నెలల్లో తేల్చాలని సూచించింది.. అయితే ఈ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని తేల్చింది. మళ్లీ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టుకు వెళ్లి తెలంగాణ హైకోర్టు తీర్పుపై తాజాగా స్టే తెచ్చుకున్నారు.ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఆయనకు, ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ మంజూరు చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో వీరికి విధించిన 7 ఏళ్ల జైలు శిక్షను హైకోర్టు కొట్టివేసింది. అయితే, దేశం విడిచి వెళ్లకూడదని, రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. దాదాపు 15 ఏళ్లుగా నడుస్తున్న ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ జరగ్గా.. నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. బి.వి.శ్రీనివాస రెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వి.డి. రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్లకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది.సీబీఐ విచారణ కొనసాగే అవకాశం హైకోర్టు



తాజాతీర్పుతో శ్రీలక్ష్మి పై సీబీఐ జరుపుతున్న విచారణ మరింత బలపడే అవకాశం ఉంది. గతంలో కోర్టు ఆమెను నిందితురాలిగా గుర్తించిన నేపథ్యంలో, ఇప్పుడు పునర్విమర్శ పిటిషన్ కూడా తిరస్కరించడంతో, ఆమె పాత్రపై మరిన్ని ఆధారాలు వెలుగులోకి రాగలవు.ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి ఇటీవల హైకోర్టును ఆశ్రయించి,ఓబుళాపురం మైనింగ్ కేసులో తాను నేరానికి సంబంధం లేనట్టుగా ప్రకటించాలంటూ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు.అయితే, పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఇప్పటికే ఆమెను ఈ కేసులో నిందితురాలిగా పేర్కొన్న నేపథ్యంలో, ఈ పిటిషన్‌కు ఎటువంటి ఆధారాలున్నాయని భావించకపోవడంతో కొట్టివేసింది.శ్రీలక్ష్మి ఐఏఎస్ పై ఆరోపణలు ఏంటి?శ్రీలక్ష్మి ఐఏఎస్ అధికారిణిపై ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో పాత్ర ఉన్నదని ఆరోపణలు వచ్చాయి.ఆమెపై అక్రమలాభాల కోసం అధికార దుర్వినియోగం చేశారని సీబీఐ ఆరోపించింది.

## తెలుగు రాష్ట్రాల రైల్వే ఆసుపత్రుల్లో సిబిఐ దాడులు




**గుంతకల్లురైల్వే,ఆగస్టు29:**కేంద్ర అవినీతినిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ తెలుగు రాష్ట్రాలతో ప్రమేయం ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు పరిచింది. విశాఖపట్నం సిబిఐ ఏసిబికి విశ్వసనీయ వర్గాల ద్వారా అందించిన సమాచారం మేరకు సిబిఐ ప్రత్యేక బృందం విజయవాడ డివిజనల్ ఆసుపత్రిలో ఆఫీస్ సూపరింటెండెంట్గా పనిచేస్తున్న హస్మత్ అలీ,దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజన్లో సీనియర్ పాసింజర్ ట్రైన్ మేనేజర్ గా పనిచేస్తన్న శివనాగ ప్రసాద్లతో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని అదుపులోకి తీసుకుంది.తనను మెడికల్ డీక్యాటగిరైజ్డ్ చేసేందుకు లక్ష రూపాయలు,ముందుగాకు దుర్చుకున్న ఒప్పందంప్రకారం ముందుగా రూ.90వేలునగదు,మరో రూ.10వేలను ఫోన్పే ద్వారా పంపాడు. ఈసమయంలో నింధితులతో పాటు ఇద్దరుకూడా ఆర్థో డాక్టర్ శ్రీనివాస సత్యనారాయణతో సికింద్రాబాద్లోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రి రూం.నెం.7లో విచారించారు.మెడికల్ డీక్యాటగి రైజేషన్‌ని మిత్తం ఇద్దరు కూడా డాక్టర్‌శ్రీనివాస సత్యనారాయణపై తీవ్రఒత్తిడి తెచ్చినట్లు అభిజువర్గాల సమాచారం.ఈ వ్యవహారానికి హస్మత్‌అబావమరిది షేక్ రసూల్(ప్రైవేటువ్యక్తి)ఇతను రైల్వే డాక్టర్లకు,రైల్వే ఉద్యోగులకుమధ్యసిక్నెస్,అన్ఫిట్,డీక్యాటగిరైజేషన్ వంటి లావాదేవీల వ్యాపాకాలకు మధ్యవర్తిగా వ్యవ హరిస్తున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి.

### ఎయిర్‌షో రిహార్సల్స్‌లో కుప్పకూలిన విమానం..పైలట్ మృతి

పోలాండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. సెంట్రల్ పోలాండ్ లోని రాడోమ్ నగరంలో జరుగుతున్న ఎయిర్‌షో రిహార్సల్స్‌లో భాగంగా పోలిష్ వైమానిక దళానికి చెందిన ఎఫ్16 ఫైటర్ జెట్ కుప్పకూలింది.ఈఘటనలో విమానాన్ని నడుపుతున్న పైలట్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఈ విషయాన్ని దేశ ఉప ప్రధాన మంత్రి వ్లాడిస్లావ్ కొసినియాక్‌కామిస్జ అధికారికంగా ధృవీకరించారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఘటన దృశ్యాలు ప్రమాదానికి సంబంధించినవీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గాల్లో బ్యారెల్‌రోల్ విన్యాసం చేయడానికి ప్రయత్నించిన యుద్ధవిమానం ఒక్కసారిగాఅదుపుతప్పి నేలవైపు దూసుకెళ్లింది. క్షణాల్లోనే రన్‌వేపైకూలిపోయి భారీ అగ్నిగోళంగా మారింది. మంటల్లో చిక్కుకున్న విమానం కొన్ని మీటర్ల దూరం దూసుకెళ్లిన దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఉప ప్రధాని సంతాపంఈ ఘటనపై పోలాండ్ ఉప ప్రధాని వ్లాడిస్లావ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు.పైలట్ మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ–ఎఫ్16 విమాన ప్రమాదంలో పోలిష్ ఆర్మీ పైలట్ వీర మరణం చెందారు.



# మోడీ మెచ్చిన అరకు కాఫీ గింజలతో గణపతి విగ్రహం



**హైదరాబాద్,ఆగస్టు26:** వినాయక చవితి సందర్భంగా విజయనగరం జిల్లాలో ఈసారి భక్తులు చూడటానికి కొత్త ఆవిష్కరణ కనబర్చారు. అరకు కాఫీ గింజలతో ప్రత్యేక వినాయక విగ్రహాన్ని యువకులు ప్రతిష్టించారు. తోటపాలెం షిర్డీసాయి కాలనీలో ఏర్పాటు చేసిన ఈవినాయకుడు భక్తులకే కాకుండా స్థానికప్రజలందరినీ ఆకట్టుకుంటున్నాడు. ప్రకృతి సిద్ధమైన వినాయకుని ఏర్పాటు చేయాలని భావించిన నిర్వాహకులు మట్టితో గణపతిని తయారు చేశారు. ఆవిగ్రహంపైఒక్కొక్క అరకు కాఫీ గింజను జోడిస్తూ కళాత్మకంగా తీర్చిదిద్దారు. సుమారు వందకిలోల కాఫీ గింజలు వినాయకుడి శరీరానికి అమర్చారు. దీంతో విగ్రహానికి ప్రత్యేకమైన మెరుపు, ఆకర్షణ కలిగింది. నెలరోజులశ్రమతో సాకారంఈ విగ్రహం రూపకల్పనకు స్థానిక యువకులు నెలరోజుల పాటు నిరంతరం కృషి చేశారు. ప్రతిరోజూ కొంత సమయం కేటాయిస్తూ, ఒక్కొక్క గింజను మట్టి విగ్రహానికి చేర్చారు. వారిపట్టుదల, ఆవిష్కరణాత్మక ఆలోచనలవల్లే ఈవినాయకుడు భక్తుల ముందుకువచ్చాడు. ఇంతకుముందు నెమలిపింఛాలతో గణపయ్యను ప్రతిష్టించిన నిర్వాహకులు ఈసారి కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు. అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన నేపథ్యంలో, అదేగింజలను వినాయకుడి రూపంలో ఉపయోగించడం భక్తులకుకొత్త అనుభూతినిస్తోంది. అరకు కాఫీకిజాతీయ, అంతర్జాతీయ గుర్తింపుఅరకు కాఫీ పేరు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ ఈ కాఫీని ప్రోత్సహిస్తూ ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా అరకు కాఫీ ప్రత్యేకతను ప్రస్తావించారు. అలాంటి కాఫీ గింజలతో వినాయకుడిని రూపొందించడం మరింత విశేషంగా నిలిచింది. భక్తుల ప్రశంసలు, ప్రజల ఆకర్షణ కాఫీ గింజలతో రూపొందిన ఈ గణనాథుడిని చూసిభక్తులు మంత్రముగ్ధులవుతున్నారు. విగ్రహం ముందు పెద్దసంఖ్యలో ప్రజలు చేరి వినాయకుని దర్శించుకుంటున్నారు. కొత్త ఆలోచనతో రూపొందించిన ఈ ప్రతిష్టాపనకు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ అరకు కాఫీవినాయకుడుభక్తి, ప్రకృతి, కళల సమ్మేళనంగా నిలిచాడు. పర్యావరణహితంగా మట్టివినాయకుడికి కాఫీగింజల అద్దకం భిన్నమైన రూపాన్ని ఇచ్చింది. గణనాథుడి నిసృజనాత్మకంగా ప్రతిష్టించినయువకుల ఆలోచలందరికీ ప్రేరణగామారింది.

# బీఎస్ఎన్ఎల్ గుడ్ న్యూస్..రూ. 151కే బోలెడన్ని సదుపాయాలు

ప్రభుత్వ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారులకు భారీ గిఫ్ట్ఇచ్చింది. ప్రైవేట్కంపెనీల పోటీలో వెనుకబడకుండా ఉండేందుకు, కొత్తఆఫర్లతో ముందుకువస్తోంది. తాజాగా బీఎస్ఎన్ఎల్ తన ప్రత్యేకప్లాన్ను ప్రకటించింది. ఓటీటీల క్రేజ్ పెరుగుతున్న తరుణం ప్రస్తుతం ప్రేక్షకులఅభిరుచి మారిపోతోంది. థియేటర్లకు వెళ్లేవారి సంఖ్యతగ్గిపోగా, ఎక్కువమందిఓటీటీల్లో సినిమాలు, వెబ్సిరీస్లు, థ్రిల్లర్, క్రైమ్, యాక్షన్, రొమాన్స్ వంటి విభిన్నకంటెంట్నువీక్షిస్తున్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ కోసం వంటల షోలు, ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్స్ కూడా విస్తృతంగా అందుబాటులోకి వస్తుండటంతో డిస్నీహాట్స్టార్, నెట్ఫ్లిక్స్, జీ5, ప్రైమ్ వీడియో, సోనీ లివ్ వంటి ప్లాట్ఫార్మ్లకు విశేషమైనఆదరణలభిస్తోంది. టెలికాంసంస్థల పోటీఈనేపథ్యంలో నేజియో, ఎయిర్టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ టెలికాం సంస్థలు తమ రీఛార్జ్ ప్లాన్లలో భాగంగా ఓటీటీ సబ్స్క్రిప్షన్లను అందిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. అదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కూడా పోటీలో నిలబడేందుకు కొత్తఅడుగులు వేస్తోంది. బీఎస్ఎన్ఎల్బిఐటీవీ సర్వీస్ ప్రారంభంఈఏడాది ఫిబ్రవరిలోబీఎస్ఎన్ఎల్ తనగిజు సర్వీస్ను ప్రారంభించింది. మొదట ఫ్రీ టెస్టింగ్గా అందించిన ఈ సర్వీస్ ద్వారా లైవ్ టీవీ ఛానెల్స్తో పాటు ఓటీటీ కంటెంట్ అందించబడింది. ఇప్పుడు ఈ సర్వీస్ను ప్రత్యేక సబ్స్క్రిప్షన్ ప్లాన్తోఅధికారికంగా ప్రవేశపెట్టింది. రూ.151 ప్లాన్ ప్రత్యేకతలు కొత్తగా ప్రవేశపెట్టిన రూ.151 రీఛార్జ్ ప్లాన్లో వినియోగదారులకు 25కు పైగా ఓటీటీ సబ్ స్క్రిప్షన్లు లభించనున్నాయి. అదనంగా 450కుపైగా లైవ్ టీవీ ఛానెల్స్ కూడా అందించబడుతున్నాయి. సోనీ లివ్, సన్ నెక్ట్స్, జీ5, ఈటీవీవిన్, ఆహా, ఫ్యాన్కోడ్, డిస్కవరీ ఇలాపాపులర్ ప్లాట్ఫార్మ్లు ఈప్లాన్లోభాగమవుతున్నాయి. వ్యాలిడిటీ వివరాలు ఈప్లాన్కుసంబంధించి స్పష్టమైన వ్యాలిడిటీని బీఎస్ఎన్ఎల్ ప్రకటించకపోయినా, 30రోజుల పాటు మాత్రమే అందుబాటులో ఉండవచ్చని టెలికాం టాక్ రిపోర్ట్ చేస్తోంది. అలాగే రూ.28, రూ.29 ధరలకే మరో రెండు బీఐటీవీ ఓటీటీ ప్లాన్లు కూడా త్వరలో ప్రకటించనుందని సమాచారం.

# టైటిల్ దిశగా పీవీ సింధు

**న్యూఢిల్లీ, ఆగస్టు29:** బ్యాడ్మింటన్ ప్రపంచంలో తెలుగు తేజం, భారత స్టార్ షట్లర్ పీవీ సింధు మరోసారి తనప్రతిభను నిరూపించింది. గత కొన్ని నెలలుగా ఫామ్లో లేనన్న విమర్శలను పక్కనబెట్టి, అత్యంత ప్రతిష్టాత్మక మైన బీడబ్ల్యూఎఫ్వరల్డ్ ఛాంపియన్షిప్స్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్లో సింధు 2119, 2115 తేడాతో ప్రపంచ రెండో ర్యాంకర్, చైనీస్ స్టార్షట్లర్ వాంగ్ జి యిపై ఘనవిజయం సాధించింది. 48 నిమిషాల పాటు సాగిన ఈ ఉత్కంఠభరిత పోరులో సింధు తన పటిమ, అనుభవం, ధైర్యసాహసాలతో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి గేమ్లో వాంగ్ గట్టి పోటీ ఇచ్చినా, సింధు తన శక్తివంతమైన స్మాష్లు, ఖచ్చితమైన నెట్షాట్లతో ఆధిపత్యంసాధించింది. చివరి దశలో ఆత్మవిశ్వాసంతో ఆడిన సింధు గేమ్ పాయింట్ను తన ఖాతాలో వేసుకుంది. రెండో గేమ్లో ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించిన సింధు ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి, వరుస పాయింట్లు సాధించి గెలుపు ఖాయం చేసింది. సింధు మళ్లీ తన ఫామ్లోకి వచ్చిందని ఈ విజయంతో సింధు వాంగ్పై తన ముఖాముఖి రికార్డ్ను 32తో మెరుగుపరచుకుంది. అంటే ఐదు సార్లు తలపడిన ఈ ఇద్దరిలో సింధు మూడు సార్లు పైచేయి సాధించింది. ప్రపంచ రెండో ర్యాంకర్ను ఓడించడం ద్వారా సింధు మళ్లీ తన ఫామ్లోకి వచ్చిందని అభిమానులు భావిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు ప్రారంభమయ్యే క్వార్టర్ ఫైనల్లో ఇండోనేషియా ప్లేయర్ పుత్రి కుసుమవర్ధనితో సింధు తలపడనుంది. 38వ ర్యాంకర్ అయిన పుత్రి కుసమవర్ధనితో 12వ ర్యాంకర్ పీవీ సింధు ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గెలిచింది. గతేడాది జరిగిన ఉబెర్ కప్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్లో సింధు 2115, 2117 తేడాతో పుత్రి కుసుమ వర్ధనిపై విజయం సాధించింది. ఈ రికార్డ్ ప్రకారం సింధు సునాయసంగాసెమీఫైనల్ చేరడంఖాయంగా కనిపిస్తోంది. క్వార్టర్ ఫైనల్కు



సాత్విక్చి రాగ్జోడీ బీడ్ల్యూఎఫ్వరల్డ్ ఛాంపియన్షిప్స్ లో సింధుకు మెరుగైన రికార్డ్ ఉంది. 2019 లోస్వర్ణపతకం సాధించిన సింధు. 2017, 2018 టోర్నీలో రజత పతకాలు అందుకుంది. 2013, 2014లోక్యాంస్య పతకాలు సాధించింది. ఈసారి తిరిగి స్వర్ణం సాధించాలనే పట్టుదలతో ఉంది. పురుషుల డబుల్స్లో సాత్విక్ సాయిరాజ్చిరాగ్ శెట్టి జోడీక్వార్టర్ ఫైనల్కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్లో సాత్విక్చిరాగ్ 19 21, 2115, 2117 తేడాతో చైనాకు చెందిన లియాంగ్, వాంగ్జోడీని మట్టి కరిపించింది. మిక్స్డ్ డబుల్స్లో ధ్రువ్ కపిలతనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదోర్యాంక్ జంటకు షాకిచ్చింది. మిక్స్డ్ డబుల్స్లో ధ్రువ్ పిలతనీషా క్రాస్టో జోడీ ప్రపంచ ఐదోర్యాంక్ జంటకు షాకిచ్చింది. ప్రిక్వార్టర్స్లో భారత ద్వయం ధ్రువ్పిల 1921, 21 12, 2115తోటాంగ్ చున్యింగ్సూట్(హాంకాంగ్) జంటపై గెలుపొందింది. పురుషుల సింగిల్స్ రెండోరౌండ్లో హెచ్ఎస్ ప్రణయ్ 821, 21 17, 2123తో ఆండర్స్ ఆంథోన్సెన్(డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు.

# అమెరికా విద్యార్థి వీసా నిబంధనలపై కొత్త ప్రతిపాదన



అమెరికా డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ విదేశీ విద్యార్థులకు జారీ చేసే ఎఫ్1, జే1 వీసాలపై కాలపరిమితి విధించే కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ నిబంధన ప్రకారం, విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు గరిష్టంగా నాలుగేళ్ల మాత్రమే అమెరికాలో ఉండగలరు. ప్రస్తుతం ఉన్న డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ విధానాన్ని తొలగించి, ఈ పరిమితిని విధించాలని ఆలోచిస్తోంది. ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు 24 నెలలు, పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులకు 12 నెలలు మాత్రమే అనుమతి ఇవ్వాలని ప్రతిపాదించింది. ఇప్పటికే సోషల్ మీడియా వెట్టింగ్, వీసా ఇంటర్వ్యూ నిబంధనలను కఠినతరం చేసిన నేపథ్యంలో ఈ కొత్త రూల్ విద్యార్థుల ఆశలను మరింత దెబ్బతీసే అవకాశం ఉంది. భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం ప్రస్తుతం అమెరికాలో 3.3 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు ఉన్నారు, వీరిలో ఎక్కువ మంది ఎఫ్1 వీసాలపై చదువుతున్నారు. ఈ కొత్త నిబంధనలు భారతీయ విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. అమెరికా యూనివర్సిటీలు నాణ్యమైన విద్య అందించడం వల్ల భారతీయులు అధిక సంఖ్యలో వెళ్తున్నారు, కానీ నాలుగేళ్ల పరిమితి వల్ల ఐదేళ్ల బ్యాచిలర్ డిగ్రీలు, ఎక్కువ కాలం పట్టే మాస్టర్స్, పీహెచ్డీ కోర్సులు చేసే వారు వీసా పొడిగింపు కోసం అదనపు దరఖాస్తులు చేయాలి. ఇది ఖర్చులు, సమయం పెరిగేలా చేస్తుంది, మరియు ఓవర్స్టే రిస్క్ వల్ల 310 సంవత్సరాలు అమెరికాకు తిరిగి రాకుండా నిషేధం ఎదుర్కొవచ్చు. అమెరికా విద్యార్థి వీసా నిబంధనలపై కొత్త ప్రతిపాదన-అమెరికా విద్యార్థి వీసా నిబంధనలపై కొత్త ప్రతిపాదన ప్రస్తుత వ్యవస్థ కొత్త మార్పులు ప్రస్తుతం ఎఫ్1 వీసాపై చదువు పూర్తి చేసిన విద్యార్థులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా ఒక సంవత్సరం (కోర్సులకు మూడేళ్లు) అమెరికాలో పని చేసి, తర్వాత బీ1తీ వీసా ద్వారా ఉద్యోగాలు సంపాదించుకుంటారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్ లేదా ద్వారా కంపెనీలు వీసాలు మార్చిస్తాయి. కానీ, కొత్త నిబంధనలతో నాలుగేళ్ల పరిమితిలో కూడా చేర్చబడటం వల్ల, ఎక్కువ కాలం పట్టే కోర్సులు చేసే వారు అర్హత కోల్పోతారు. ఇది ఉద్యోగ అవకాశాలను తగ్గించి, అమెరికా విద్యా సంస్థల ఆకర్షణను తగ్గిస్తుంది. ఈ ప్రతిపాదన 2020లో ట్రంప్ పరిపాలనలో ముందుకు వచ్చినట్టుగా ఉంది, అప్పుడు బైడెన్ రద్దు చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రతిపాదిస్తున్న నేపథ్యంలో, భారతీయ విద్యార్థులు కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి రావచ్చు.

# వచ్చే సంవత్సరం మార్కెట్లోకి జియో ఐపీఓ - ముకేశ్ అంబానీ కీలక ప్రకటన

ఇంటర్నెట్ డెస్క్: రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ టెలికాం సంస్థ జియో (2026) త్వరలోనే తన ప్రాథమిక షేర్ల పబ్లిక్ ఇష్యూను మార్కెట్లోకి తీసుకురానుంది. (2026) తొలి అర్ధభాగంలో జియో ఐపీఓ రానున్నట్లు రిలయన్స్ సీఎండీ ముకేశ్ అంబానీ వార్షిక సాధారణ సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. ఈ ఐపీఓ పెట్టుబడిదారులకు ఒక గొప్ప అవకాశం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జియో ఎప్పటికీ తన ఐదు ప్రధాన హామీలకు కట్టుబడి ఉంటుందని అంబానీ చెప్పారు. ప్రతి భారతీయుడిని మొబైల్ మరియు హోమ్ బ్రాడ్బ్యాండ్తో కలుపుతుందని తెలిపారు. ప్రతి గృహానికి స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్, జియో టీవీ ఓఎస్ వంటి డిజిటల్ సేవలను అందిస్తామని వాగ్దానం చేశారు. వ్యాపార వేదికలను సురక్షితంగా డిజిటల్ వైపు మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతామని అన్నారు. అలాగే, భారత్లో కృత్రిమ మేధ విప్లవాన్ని ముందుకు నడిపించడమే కాకుండా, జియో భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లకు కూడా విస్తరించబోతుందని ప్రకటించారు. జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ, ప్రస్తుతం జియోకు 500 మిలియన్లకుపైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఈ సంఖ్య అమెరికా, యూకే, ఫ్రాన్స్ దేశాలమొత్తం జనాభాకంటే ఎక్కువని గర్వంగా పేర్కొన్నారు. 2019లో జరిగిన తిబిలీలో ముకేశ్ అంబానీ, తమ టెలికాం మరియు రిటైల్ వ్యాపారాలను ఐదు సంవత్సరాలలో లిస్టింగ్ చేస్తామని ప్రకటించారు. కానీ అప్పటి నుంచి స్పష్టత లేక ఇన్వెస్టర్లు ఎదురుచూస్తూ ఉన్నారు. తాజాగా చేసిన ప్రకటన పెట్టుబడిదారుల్లో కొత్త ఉత్సాహం నింపింది. బ్రోకరేజీ సంస్థ సిటీ అంచనా ప్రకారం, జియో విలువ సుమారు 120 బిలియన్ డాలర్లు ఉండే అవకాశం ఉంది. ఈ ఐపీఓ విడుదలైతే, అది భారత్ చరిత్రలోనే అతిపెద్ద ఒకటిగా నిలిచే అవకాశముంది.

# రాజ్యాంగ రక్షణ కోసమే ఉపరాష్ట్రపతి ఎన్నికలు

**హైదరాబాద్, ఆగస్టు28:** ఉపరాష్ట్రపతి ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షకులకు, రాజ్యాంగ వ్యతి రేకులకు మధ్య జరుగుతున్న పోరు అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రజాస్వామ్య పరిరక్షకుడని కొనియాడారు. ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద నారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీల కూటమి నుంచి ఉపరాష్ట్ర పతి అభ్యర్థిగా ఎంపిక చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి కింది స్థాయి నుండి సుప్రీం కోర్టు. న్యాయమూర్తిగా, అభ్యుదయ వాదిగా, రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా పేరు గడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించిన వెంటనే ఎన్డీఏ కూటమిలో తీవ్రమైనటువంటి భయం, వణుకు నెలకొందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మావోయిస్టు అంటూ వ్యాఖ్యానించడాన్ని నారాయణ తప్పు పట్టారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పట్ల బిజెపిలోని భయాన్ని వ్యక్తం చేస్తున్నదని చెప్పారు. ఆపరేషన్ కగార్ పేరుతో సుదర్శన్ రెడ్డిని అంతమొందిస్తారా అంటూ అమిత్ షా వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఇప్పటిదాకా ఉపరాష్ట్ర పతిగా ఉన్న జగదీప్ ధనకర్ ఏమైపోయారో, అసలు ఉన్నారో లేరో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఉపరాష్ట్రపతి ఎన్నికలు సిపిఐ నారాయణ రాజ్యాంగ రక్షణ కోసమే ఉపరాష్ట్రపతి ఎన్నికలు-సిపిఐ నారాయణ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి విపక్షాల మద్దతు బిజెపికి వ్యతిరేకంగా ఉన్నందునే జగదీప్ ధన్కర్ ను అర్ధాంతరంగా ఆ పదవి నుండి వైదొలిగేలా చేశారని విమర్శించారు. ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో విపక్ష పార్టీలన్నీ కలిసి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించామని, ఆయన అభ్యర్థిత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఇండియా కూటమికి దూరంగా ఉన్న ఆద్మీ పార్టీ కూడా స్వాగతించిందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేసే ఆయన్ని గెలిపించుకోవడం చాలా అవసరమన్నారు. ఏపీ లో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్షనేత జగన్ ఈ విషయంలో ఆలోచించాలని, తెలుగువాడైన సుదర్శన రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిలిపినఅభ్యర్థి అంటూ చేసినవ్యాఖ్యలు సరికాదన్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శనరెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్నీ పార్టీలు తమ రాజకీయాలను పక్కన పెట్టి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఓడించడంద్వారానే దేశంలోప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవల్సినఅవసరం ఉందన్నారు.

# ఘనంగా విశాల్,ధన్సిక నిశ్చితార్థం

**కోలీవుడ్, ఆగస్టు28:** కోలీవుడ్ యాక్షన్ హీరోగా, విలక్షణనటుడిగా పేరుపొందిన విశాల్ తనపుట్టినరోజు సందర్భంగా అభిమానులకు మరపురాని బహుమతి ఇచ్చారు. ఆయన ప్రేయసి, ప్రముఖ నటి సాయి ధన్సికతో నిశ్చితార్థం శుక్రవారం చెన్నైలోని తన నివాసంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఇరు కుటుంబాల సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. పెద్దగా హంగు ఆర్భాటాలు లేకుండా జరిపిన ఈ కార్యక్రమం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. ముఖ్యంగా, ఈ జంట ఉంగరాలు మార్చుకుంటున్న ఫొటోలు వైరల్ అవుతూ అభిమానుల్లో భారీ స్థాయిలో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. విశాల్-సాయి ధన్సిక ప్రేమకథ గత ఏడాది నుంచే సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ సంవత్సరం మే నెలలోనే ఈ ఇద్దరూ అధికారికంగా ప్రేమలో ఉన్నట్టు ప్రకటించారు. అప్పటి నుంచి వీరి వివాహం ఎప్పుడవుతుందనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. అసలైన ప్లాన్ ప్రకారం, విశాల్ పుట్టినరోజైన ఈరోజే పెళ్లి జరగాల్సి ఉందని సమాచారం. కానీ, అనుకోని కారణాలతో పెళ్లి వాయిదా పడింది. భవనం నిర్మాణం పూర్తయిన తర్వాతే పెళ్లి అయితే, విశాల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నడిగర్ సంఘం (తమిళ నటీనటుల సంఘం) భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాతే పెళ్లి



చేసుకుంటానని విశాల్ గతంలో ప్రకటించారు. ఇక నటి సాయి ధన్సిక విషయానికొస్తే, జూనియర్ ఆర్టిస్ట్గా కెరీర్ ప్రారంభించి తన ప్రతిభతో ఎదిగారు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి చిత్రంలో ఆయన కూతురి పాత్రలో అద్భుతంగా నటించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా తర్వాత ఆమెకు తమిళంతో పాటు తెలుగులోనూ వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఇద్దరూ తమ కెరీర్లో బిజీగా ఉండగా, త్వరలోనే వీరి పెళ్లి తేదీని ప్రకటించే అవకాశం ఉంది.

# సెప్టెంబర్ 7 నుంచి బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం




**టాలీవుడ్, ఆగస్టు29:** తెలుగు టెలివిజన్ చరిత్రలో తొలిసారిగా బిగ్ బాస్ సరికొత్త ప్రయోగం చేయబోతోంది. ఒకే ఇంటిలో కాకుండా, రెండు ఇళ్లలో సీజన్ 9 జరగనుంది. సెలబ్రిటీలు వర్సెస్ సామాన్యులు అనే వినూత్న థీమ్తో ఈ సీజన్ ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రోమోలో నాగార్జున డబుల్ హౌస్-డబుల్ డోస్" అని చెప్పడంతో ప్రేక్షకుల ఆసక్తి మరింత పెరిగింది. నాగార్జున హోస్టింగ్-తొమ్మిదో సీజన్ ప్రత్యేకత ఎనిమిది విజయవంతమైన సీజన్ల తర్వాత, ఈ తొమ్మిదో సీజన్ను కూడా అక్కినేని నాగార్జుననే హోస్ట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ఈ కొత్త సీజన్ ప్రారంభం కానుంది. కొత్త కాన్సెప్ట్ కారణంగా, బిగ్ బాస్ అభిమానులు షో కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సామాన్యుల ఎంపికలో కొత్త పద్ధతిఈసారి సామాన్యుల ఎంపికను నిర్వాహకులు ప్రత్యేకంగా చేశారు. అగ్నిపరీక్ష"అనే ప్రీషో నిర్వహించి, వేలాది దరఖాస్తుల నుంచి 40 మందిని ఎంపిక చేశారు. వీరికి విభిన్నమైన కఠిన టాస్కులు ఇచ్చి, అందులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ముగ్గురు మాత్రమే బిగ్ బాస్ హౌస్లోకి అడుగుపెట్టనున్నారు. ఈ ప్రీషోకు అభిజిత్, బిందు మాధవి, నవదీప్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కంటెస్టెంట్లపై ఊహాగానాలు అధికారిక జాబితా ఇంకా వెలువడకపోయినా, సోషల్ మీడియాలో ఇప్పటికే కొన్ని పేర్లు బలంగావినిపిస్తున్నాయి. సాయికిరణ్, ఛత్రపతిశేఖర్, ఇమ్మాన్యుయెల్, సుమంత్ అశ్విన్, రీతూ చౌదరి, అనిల్ (మై విలేజ్ షో) వంటి వారు ఈ సీజన్లో ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. ప్రేక్షకుల అంచనాలు రెండు ఇళ్లు-రెండు జట్లు అనే ఫార్మాట్ కారణంగా ఈసారి డ్రామా, ఎమోషన్స్, ఎంటర్టైన్మెంట్ రెట్టింపు స్థాయిలో ఉండబోతుందని ప్రేక్షకులు భావిస్తున్నారు. సెలబ్రిటీలు-సామాన్యుల మధ్య జరగబోయే పోరులో ఎవరు విజేతలుగా నిలుస్తారో తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 7 వరకు వేచి చూడాల్సిందే.

# సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా వల్ల నా కెరీర్ నాశనం అయ్యింది

**బాలీవుడ్, ఆగస్టు29:** సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. ఆయన సినిమా రిలీజ్ అవుతుందంటే ఫ్యాన్స్ పండుగ వాతావరణంలో మునిగిపోతారు. 70 ఏళ్లు దాటినా ఆయన అదే ఉత్సాహంతో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. యంగ్ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా వరుస ప్రాజెక్ట్స్ చేస్తూ ఫ్యాన్స్ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ విడుదలైనా, ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. సినిమా వల్ల నా కెరీర్ దెబ్బతిన్నదని ప్రస్తుతం రజినీకాంత్ జైలర్ 2 సినిమాలో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఇక ఇదిలా ఉంటే, రజినీకాంత్తో చేసిన సినిమా వల్ల నా కెరీర్ దెబ్బతిన్నదని ఓ ప్రముఖ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమె సాధారణ హీరోయిన్ కాదు, బాలీవుడ్లో స్టార్ హీరోయిన్. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో టాప్ హీరోల సరసన నటించి హిట్లు అందించిన నటి మనీషా కొయిరాలా. భారతీయుడు, ఒకే ఒక్కడు వంటి బ్లాక్బస్టర్ చిత్రాల ద్వారా తెలుగులోనూ మంచి పేరు తెచ్చుకుంది. కెరీర్ పీక్లో ఉన్న సమయంలో క్యాన్సర్ బారిన పడినా, ధైర్యంగా పోరాడి తిరిగి రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి అడపాదడపా సినిమాలు చేస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మనీషా కొయిరాలా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. సినిమా కారణంగా చాలా



నష్టపోయాను అని తెలిపింది సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమా వల్ల తన కెరీర్ నాశనం అయ్యిందని తెలిపింది. రజినీకాంత్ తో కలిసి బాబా సినిమాలో నటించింది మనీషా కొయిరాలా అయితే బాబా సినిమా కారణంగా చాలా నష్టపోయాను అని తెలిపింది. బాబా సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై డిజాస్టర్ అయ్యింది. బాబా సినిమా ఫ్లాప్ అవ్వడంతో తనకు సౌత్ నుంచి ఆఫర్స్ తగ్గిపోయాయి అని తెలిపింది. బాబాకు ముందు సౌత్ నుంచి చాలా ఆఫర్స్ వచ్చాయి..కానీ బాబా తర్వాత ఆఫర్స్ రాలేదు అని తెలిపింది మనీషా కొయిరాలా. ఈ కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ గా మారాయి.

# బీసీసీఐ అధ్యక్షుడి పదవికి గుడ్బై చెప్పిన రోజర్ బిన్నీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** బీసీసీఐలో అనూహ్యమైన పరిణామం చోటు చేసుకుంది. క్రికెట్ అభిమానులను, నిర్వాహకులను ఆశ్చర్యానికి గురి చేస్తూ ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్లో జరగనున్న బీసీసీఐ ఎన్నికల వరకు రాజీవ్ శుక్లా ఈ పదవిలో కొనసాగనున్నారు. వివరాల ప్రకారం, బుధవారం జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సెల్ సమావేశం రాజీవ్ శుక్లా నేతృత్వంలోనే జరిగింది. ఇది రోజర్ బిన్నీ రాజీనామా విషయాన్ని మరింత బలపరుస్తోంది. అయితే ఆయన ఎందుకు పదవి నుంచి తప్పుకున్నారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కొందరు చెబుతుండగా, మరికొందరు మాత్రం క్రికెట్ బోర్డు అంతర్గత రాజకీయాలే దీనికి కారణమని అభిప్రాయపడుతున్నారు. కొత్త లీడ్ స్పాన్సర్ అంశంపై ఆయన స్థానంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్లో జరగనున్న బీసీసీఐ ఎన్నికల వరకు శుక్లా ఈ పదవిలో కొనసాగుతారు. నేషనల్ మీడియా కథనాల మేరకు బుధవారం నిర్వహించిన బీసీసీఐ అపెక్స్ కౌన్సెల్ సమావేశం రాజీవ్ శుక్లా నేతృత్వంలో జరిగింది.. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో రోజర్ బిన్నీ మళ్లీ పోటీ చేసి గెలిస్తే అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో సెప్టెంబర్ తర్వాత బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా టీమిండియా కొత్త లీడ్ స్పాన్సర్ అంశంపై చర్చ జరిగినట్లు తెలిసింది. డ్రీమ్11తో ఒప్పందం ముగియడంతో భారత జట్టుకు ప్రస్తుతం ప్రధాన స్పాన్సర్ లేరు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంత తక్కువ సమయంలో కొత్త స్పాన్సర్ను ఖరారు చేయడం



బీసీసీఐకి పెద్ద సవాలుగా మారింది. కొత్త టెండర్ పిలిచి, చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేయడానికి సమయం పడుతుంది. ఐదు నెలల సమయం పట్టే అవకాశంఅందుకే ఆసియా కప్నకు మాత్రమే తాత్కాలిక స్పాన్సర్ను తీసుకునే ఆలోచన లేదు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు, అంటే సుమారు రెండున్నరేళ్ల పాటు దీర్ఘకాలిక స్పాన్సర్ను తీసుకురావడమే మా లక్ష్యం" అని బోర్డు వర్గాలు స్పష్టం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇటీవల పార్లమెంటులో కొత్త జాతీయ క్రీడా పాలన చట్టం ఆమోదం పొందినప్పటికీ, అది పూర్తిగా అమల్లోకి రావడానికి మరో నాలుగు నుంచి ఐదు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ కారణంగా సెప్టెంబర్లో జరిగే బీసీసీఐ ఎన్నికలు, ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లోధా కమిటీ సిఫార్సులతో రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే జరుగుతాయని తెలిసింది. ఈ పాత నిబంధనల ప్రకారం, ఆఫీస్ బేరర్ల వయోపరిమితి 70 ఏళ్లుగా ఉండగా, కొత్తచట్టంలో దానిని75ఏళ్లకు పెంచే అవకాశం కల్పించారు.

# హసీన్ జహాన్తో వివాదంపై స్పందించిన షమీ



**న్యూఢిల్లీ, ఆగస్టు29:** టీమిండియా పేసర్ మహ్మద్ షమీ తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా భార్య హసీన్ జహాన్తో కొనసాగుతున్న వివాదాలపై మొదటిసారిగా బహిరంగంగా మాట్లాడారు. ఎన్నేళ్లుగా తనపై వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, గతం గురించి తాను ఆలోచించనని, తన దృష్టి మొత్తం క్రికెట్పైనే ఉందని స్పష్టం చేశారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షమీ ప్రశ్నలకు సమాధానమిస్తూ,"గతం గురించి బాధపడడం నేను ఇష్టపడను. ఏమి జరిగిందో అది జరిగిపోయింది. నేను ఎవరినీ తప్పుపట్టను, నన్ను నేనూ నిందించను. ఇప్పుడు నాకు ముఖ్యమైనది క్రికెట్ మాత్రమే. వివాదాలకన్నా నా కెరీర్ను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం"అని స్పష్టం చేశారు. హసీన్ జహాన్తో వివాదంపై స్పందించిన షమీవ్యక్తిగత జీవితంపై షమీ స్పందన 2014లో హసీన్ జహాన్తో వివాహం చేసుకున్న షమీ, నాలుగేళ్లకే విభేదాల కారణంగా వేరు అయ్యారు. 2018 నుంచి ఇద్దరూ విడిగా జీవిస్తున్నారు. ఆ తర్వాత నుంచి షమీపై హసీన్ జహాన్ అనేక ఆరోపణలు చేశారు. గృహహింస, మానసిక వేధింపులు వంటి ఆరోపణలు అప్పట్లో పెద్ద ఎత్తున చర్చకు వచ్చాయి. ఇటీవల కూడా షమీపై ఆమె విమర్శలు గుప్పించడమే కాకుండా, ఆయన వ్యక్తిత్వంపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం షమీ క్రికెట్పైనే దృష్టి సారించారు. బెంగళూరులో జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతున్నారు. అయితే, ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన షమీ 9 మ్యాచ్ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసి నిరాశపరిచారు. ఫామ్ కోల్పోవడంతో ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్కి, రాబోయే ఆసియా కప్ 2025కి ఎంపిక కాలేదు.